**Singers:** P Suseela, V Ramakrishna **Music Director:** KV. Mahadevan

---

వెళ్ళిపో వెళ్ళిపో వెళ్ళాలంటే వెళ్ళిపో ఓ కుల్లుమోతు పిల్లగా మళ్ళీ వచ్చేదాకా

నీ కళ్ళు కాస్తా ఇచ్చిపో నీ కళ్ళు కాస్తా ఇచ్చిపో

ఉండిపో ఉండిపో ఉండాలంటే ఉండిపో ఓ ఒల్లుపొగరు పిల్లా వెళ్ళ లేని కళ్ళల్లో

నువ్వు వెన్నెలల్లే ఉండిపో  నువ్వు వెన్నెలల్లే ఉండిపో

వెన్నెలతో నన్ను పోల్చకు అది సగం రోజులుంటుంది నెలకు ॥2॥

ఆ మిగతా సగం నేను ఉంటానులే ఒద్దికంటే ఇద్దరం పంచుకోవాలిలే ॥2॥

ఉండిపో ఉండిపో ఉండాలంటే ఉండిపో కుల్లుమోతు పిల్లగా మళ్ళీ వచ్చేదాకా

నీ కళ్ళు కాస్తా ఇచ్చిపో నీ కళ్ళు కాస్తా ఇచ్చిపో

మగాడివి నీకేమి పగలంతా తిరుగుతావ్ మాపటికి అలసిపోయి మత్తుగా నిదరోతావ్ ॥2॥

ఆడపిల్లవు నీకేమి అద్దమెదుట కూచుంటావ్ ॥2॥ రోజు రోజుకో కొత్తకొంగు చూసుకుంటూ గడిపేస్తావ్

వెళ్ళిపో వెళ్ళిపో వెళ్ళాలంటే వెళ్ళిపో ఓ ఒల్లుపొగరు పిల్లా వెళ్ళ లేని కళ్ళల్లో

నువ్వు వెన్నెలల్లే ఉండిపో  నువ్వు వెన్నెలల్లే ఉండిపో

నీజతలోనే నేను మగాడిని నువు లేకుంటే నాకు నేనే పగాడిని ॥2॥

పగవాడితో పోరు తెలిసినట్టు ఉండదే పడుచువాడితో పొత్తు ప్రాణాలు తీస్తది ॥2॥

అయితే ఉండిపో ఉండిపో ఉండాలంటే ఉండిపో వెళ్ళిపో వెళ్ళిపో వెళ్ళాలంటే వెళ్ళిపో

ఓ ఒల్లుపొగరు పిల్లా వెళ్ళ లేని కళ్ళల్లో నువ్వు వెన్నెలల్లే ఉండిపో

ఓ కుల్లుమోతు పిల్లగా మళ్ళీ వచ్చేదాకా నీ కళ్ళు కాస్తా ఇచ్చిపో నీ కళ్ళు కాస్తా ఇచ్చిపో

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy